

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 22-09-2025 | సంపుటి - 27 | సంచిక - 131 | రూ : 4 | పేజీలు: 8




2లో

## భారత్-పాక్ యుద్ధం ఆపింది నేనే..

నాకు నోబెల్ ఇవ్వాలి: ట్రంప్

- భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానన్న ట్రంప్
- వాణిజ్యం నిలిపివేస్తానని హెచ్చరించడం తోనే వారు ఆగిపోయారని వ్యాఖ్య

## అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు..

### మేడారంపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశం



2లో




2లో

## స్థానిక ఎన్నికల సన్నద్ధత ప్రణాళిక

రిజర్వేషన్ల ఖరారుపై పంచాయతీరాజ్ శాఖ మార్గదర్శకాలు

## తెలంగాణలో ఏ ఊరూ ఎవరి జాగీరు కాదు

- సిద్దిపేట, చింతమడకకు ఎవరు రావాలన్నా కేజీఎఫ్‌లా ఆంక్షలు విధిస్తున్నారు
- త్వరలోనే కొంతమంది భరతం పడతా
- జాగృతి అధ్యక్షురాలు కవిత



సిద్దిపేట, దుబ్బాక : 'కొంత మంది స్వార్థ పూరిత కుట్రలతో కేసీఆర్‌కు మచ్చ తెచ్చారు. ఆ విషయాన్ని నేను చెబితే, నన్ను కుటుంబం నుంచి విడగొట్టారు' అని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వగ్రామం సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్గంలో సిద్దిపేట పట్టణంలోని చౌరస్తా వద్ద జాగృతి కార్యకర్తలు

తరువాయి 2లో



2లో

## రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్టు ప్రధాని మోదీ ప్రకటన
- నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు
- భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు
- దీనిని ప్రజల కోసం 'పొదుపు పండగ'గా అభివర్ణించిన ప్రధాని




## సగం మంది నిందితులు పరారీలోనే..

- విదేశాల్లో మత్తు దందా సూత్రధారులు
- 'ఈగల్' పోరాటానికి ఇదే అడ్డంకి

రాష్ట్రంలో 'మత్తు' మహమ్మారిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' విభాగానికి నిందితులు పట్టుబడకపోవడంతో విచారణలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. పరారీలో ఉన్న నిందితులు విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఉండటంతో వారి ఆచూకీ గుర్తించడం కష్టమవుతోంది.

తరువాయి 2లో




2లో

## నారావారిపల్లె ప్రాజెక్టుకు 'స్కోచ్ గోల్డెన్ అవార్డు': సీఎం స్పందన

- సీఎం చంద్రబాబు సొంత ఊరి ప్రాజెక్టుకు జాతీయ పురస్కారం
- హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- ప్రాజెక్టు కింద 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు
- కేవలం 45 రోజుల్లోనే పనులు పూర్తి చేసిన అధికారులు
- ఢిల్లీలో అవార్డు అందుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్



2లో

## భారత్ తో నాలుగు.. యుద్ధాలు చేశాం కానీ!

: పాక్ ప్రధాని షెహబాజ్

- కశ్మీర్ సమస్య తేలకుండా భారత్‌తో సత్సంబంధాలు అసాధ్యమన్న షెహబాజ్

## యునెస్కో తాత్కాలిక జాబితాలో ఏపీకి పెద్దపీట..

తిరుమల కొండలు, విశాఖ ఎర్రమట్టి దిబ్బలకు గుర్తింపు



2లో

## యునెస్కో తాత్కాలిక జాబితాలో ఏపీకి పెద్దపీట..

# తిరుమల కొండలు, విశాఖ ఎర్రమట్టి దిబ్బలకు గుర్తింపు

అమరావతి, సెప్టెంబర్ 21 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రెండు ప్రఖ్యాత సహజ సంపదలకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. తిరుమల కొండలు, విశాఖపట్నం సమీపంలోని ఎర్రమట్టి దిబ్బలు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు సహజ, సుందర ప్రదేశాలకు ఈ జాబితాలో స్థానం లభించడం విశేషం. ఈ కొత్త చేరికలతో భారతదేశంలోని తాత్కాలిక వారసత్వ ప్రదేశాల సంఖ్య 62 నుంచి 69కి పెరిగిందని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించింది. యునెస్కో గుర్తింపు పొందిన ప్రదేశాల తుది జాబితాలో చేరడానికి తాత్కాలిక జాబితాలో స్థానం పొందడం మొదటి, కీలకమైన అడుగు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల కొండలు, ఎర్రమట్టి దిబ్బలతో పాటు, మహారాష్ట్రలోని పంచగని, మహాబలేశ్వర్‌లలో ఉన్న దక్కన్ ట్రాప్స్, కర్ణాటకలోని సెయింట్ మేరీస్ ద్వీపం, మేఘాలయలోని గుహలు, నాగాలాండ్‌లోని నాగా హిల్ ఓఫియోలైట్, కేరళలోని వర్కల క్లిఫ్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. భారతదేశ అపురూపమైన సహజ, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించి, ప్రోత్సహించడంలో మా నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తిరుమల కొండల్లోని శిలాతోరణం, ఎపార్కియన్ అన్‌కన్‌ఫర్మిటీ వంటి అరుదైన భౌగోళిక నిర్మాణాలు సుమారు 150 కోట్ల సంవత్సరాల భూమి చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని నిపుణులు వివరిస్తున్నారు. ఈ చారిత్రక, భౌగోళిక ప్రాముఖ్యత కారణంగానే తిరుమల కొండలకు ఈ ప్రత్యేక గుర్తింపు లభించింది.

## అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు.. మేడారంపై అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశం

ములుగు, సెప్టెంబర్ 21 : మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి ప్రణాళికలను ఖరారు చేసే ముందు క్షేత్రస్థాయిలో సమ్మక్కసారలమ్మ పూజారులతో చర్చించి, వారి సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా, ఈ నెల 23న తాను స్వయంగా మేడారం సందర్శిస్తానని, మంత్రులు, అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి డిజైన్లను ఖరారు చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు వెంటనే ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు. "పూజారులు కోరినట్లుగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించాలి. అయితే, అమ్మవార్ల గద్దెలను (రాతి రూపాలు) మాత్రం యథాతథంగా, ఎలాంటి మార్పులు చేయకుండా ఉంచాలి," అని ఆయన స్పష్టం చేశారు. మేడారంలో నిర్మించే స్వాగత తోరణాలు, ఇతర కట్టడాలన్నీ గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఆలయ పరిసరాల్లో స్థానిక సంప్రదాయ వృక్షాలను నాటాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వి. వెంకట నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరామ్ నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు. 2026 నాటికి మేడారం జాతరను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా, భక్తులకు ఆధునిక సదుపాయాలతో నిర్వహించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## భారత్ తో నాలుగు యుద్ధాలు చేశాం... కానీ!: పాక్ ప్రధాని

పాకిస్థాన్, సెప్టెంబర్ 21 : కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించకుండా భారత్‌తో సాధారణ సంబంధాలు సాధ్యమవుతాయని ఎవరైనా అనుకుంటే, అది పగటి కలలు కనడమే అవుతుందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరయ్యే ముందు లండన్‌లో ఆయన ప్రవాస పాకిస్థానీలతో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనాలంటే కశ్మీర్ అంశాన్ని తేల్చాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. "భారత్, పాకిస్థాన్ పొరుగు దేశాలు. మనం కలిసే జీవించాలి. కానీ కశ్మీరీ ప్రజల త్యాగాలు వృథా కారాదు. వారి రక్తం ప్రవహిస్తున్నంత కాలం శాంతి సాధ్యం కాదు. భారత్ సహకరించే ధోరణిలో కాకుండా యుద్ధ వైఖరితో వ్యవహరిస్తోంది" అని షెహబాజ్ విమర్శించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై అంతర్జాతీయ దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో భారత్‌తో జరిగిన నాలుగు యుద్ధాల వల్ల తమ దేశం బిలియన్ల కొద్దీ డాలర్లను నష్టపోయిందని షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బును పాకిస్థాన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేసి ఉంటే దేశం ఎంతో అభివృద్ధి చెందేదని అన్నారు. "మనం ప్రేమతో, పరస్పర గౌరవంతో జీవించాలా లేక పోరాటాలతోనే కొనసాగాలా అన్నది మన చేతుల్లోనే ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని గాజాలో జరుగుతున్న పరిణామాలతో షెహబాజ్ పోల్చారు. గాజాలో 64 వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని ఆరోపించారు. కశ్మీర్, గాజా రెండు సమస్యలపైనా అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కాగా, ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో జరగవని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది : ప్రధాని మోదీ

ఢిల్లీ, సెప్టెంబర్ 21 : దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన సోమవారం (సెప్టెంబర్ 22) నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని, ఇది ప్రజలకు ఒక 'పొదుపు పండగ' అవుతుందని ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలో నూతన అధ్యాయానికి ఇదే నాంది అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం వల్ల ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరలకే సులభంగా కొనుగోలు చేయవచ్చని ప్రధాని తెలిపారు. "ఇది ప్రతి భారతీయుడికి ఒక జీఎస్టీ పొదుపు పండగలాంటిది," అని ఆయన అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం వల్ల ముఖ్యంగా పేదలు, నూతన మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనం కలుగుతుందని మోదీ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు సామాన్యులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మధ్యతరగతి కుటుంబాలు, మహిళలు, యువతకు ప్రత్యక్షంగా మేలు చేస్తాయని ఆయన వివరించారు. 'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ కొత్త విధానంలో పన్నుల నిర్మాణాన్ని సరళీకరించారు. దీని ప్రకారం 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. కేవలం అత్యంత విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై మాత్రమే అదనంగా 40 శాతం పన్ను విధిస్తారు. సెప్టెంబర్ 4న ప్రభుత్వం ప్రకటించిన ఈ రేట్ల తగ్గింపు, 2017 జులైలో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత జరిగిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా నిలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ ఏకాభిప్రాయంతో 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ సంస్కరణలకు ఆమోదముద్ర పడింది. ఈ నిర్ణయం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న సహకార స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. కొత్త పన్నుల విధానం వల్ల వస్తువులు చౌకగా మారడంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని, అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నారావారిపల్లె ప్రాజెక్టుకు 'స్కోచ్ గోల్డెన్ అవార్డు'..

అమరావతి, సెప్టెంబర్ 21 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత గ్రామమైన నారావారిపల్లెలో చేపట్టిన 'స్వర్ణ నారావారిపల్లె' ప్రాజెక్టుకు ప్రతిష్ఠాత్మకమైన 'స్కోచ్ గోల్డెన్ అవార్డు' లభించింది. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల సీఎం ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ లో స్పందించారు. "స్వర్ణ నారావారిపల్లె ప్రాజెక్టుకు మొదటి సంవత్సరంలోనే స్కోచ్ గోల్డెన్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ అద్భుతమైన విజయం వెనుక ఉన్న బృందాన్ని, ప్రతి ఒక్కరినీ, ప్రతి కుటుంబాన్ని నేను అభినందిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం 45 రోజుల్లోనే 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశామని, ఇది కర్బన ఉద్గారాలను తగ్గించి హరిత స్వర్ణాంధ్రకు మార్గం సుగమం చేస్తుందని సీఎం తెలిపారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు కలిసి ఈ అవార్డును అందుకున్నారు. ఈ గుర్తింపు రావడం పట్ల జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం రూ. 20.68 కోట్ల వ్యయంతో 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు బిగించారు. ఇందులో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రూ. 10.19 కోట్లు అందించగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 10.49 కోట్లు సమకూర్చింది. దీని ద్వారా ఏర్పాటు చేసిన 3,396 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ల వల్ల ఏటా 4.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. దీని విలువ సుమారు రూ. 3.79 కోట్లు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.92 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతాయని అంచనా. కాగా, చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లె, రంగంపేట, రామిరెడ్డిపల్లి గ్రామాలను కలిపి సమగ్రంగా అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ 'స్వర్ణ నారావారిపల్లె విజన్'ను ప్రారంభించిన విషయం తెలిసిందే.

## భారత్-పాక్ యుద్ధం

# ఆపింది నేనే.. నాకు నోబెల్ ఇవ్వాలి: ట్రంప్

అమెరికా, సెప్టెంబర్ 21 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, ఈ ఘనతకు గానూ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఆయన అన్నారు. వాణిజ్యాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించి ఈ సంక్షోభానికి తెరదించినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం జరిగిన అమెరికన్ కార్నర్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్స్ డిన్నర్‌లో ట్రంప్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో ప్రపంచ వేదికపై అమెరికాకు ఎన్నడూ లేనంత గౌరవం లభించిందని ట్రంప్ తెలిపారు. "మేం శాంతి ఒప్పందాలు కుదురుస్తున్నాం, యుద్ధాలను ఆపుతున్నాం. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని మేమే ఆపాం" అని ఆయన స్పష్టం చేశారు. దీన్ని ఎలా సాధించారో వివరిస్తూ, "వాణిజ్యంతోనే దీన్ని ఆపాను. ఇరు దేశాల నేతలంటే నాకు గౌరవం ఉంది. కానీ, 'మీరు యుద్ధానికి దిగితే మేం ఎలాంటి వాణిజ్యం చేయబోం' అని నేను వారికి స్పష్టం చేశాను. వారి వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి. దాంతో వారు యుద్ధం ఆపేశారు" అని ట్రంప్ వివరించారు. కేవలం భారత్‌పాకిస్థాన్ మధ్యే కాకుండా, థాయ్‌లాండ్‌కంబోడియా, ఆర్మేనియాఅజర్‌బైజాన్, సెర్బియాకొసోవో సహా మొత్తం ఏడు యుద్ధాలను తాను ఆపినట్లు ట్రంప్ పేర్కొన్నారు. తాను ఆపిన వాటిలో 60 శాతం వాణిజ్యసంబంధాల ద్వారానే సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే నోబెల్ బహుమతి వస్తుందని కొందరు తనతో అన్నారని చెబుతూ, "మరి నేను ఆపిన ఈ ఏడు యుద్ధాల సంగతేంటి? నాకు ప్రతిదానికీ ఒక నోబెల్ బహుమతి రావాలి కదా?" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, అందుకే రష్యాఉక్రెయిన్ వివాదాన్ని పరిష్కరించడం సులభమని తాను భావించానని, ఏదో ఒక విధంగా దాన్ని కూడా పరిష్కరించి తీరతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో ఏ ఊరూ ఎవరి జాగీరు కాదు

(మొదటిపేజీ తరువాయి)

సన్మానించారు. సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేశారు. చింతమడకలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 'చింతమడక ఉద్యమ గడ్డ. ఈ మట్టి నుంచే తెలంగాణ ఉద్యమం పుట్టింది. ఈ గ్రామం అందించిన పులే.. కేసీఆర్. అన్ని కులాలను, మతాలను కలుపుకోవాలని ఈ గ్రామం నేర్పింది. 2004లో సిద్దిపేట ఎమ్మెల్యేగా కేసీఆర్ రాజీనామా చేసి, ఎంపీగా ఎన్నికవడంతో ఇక్కడి నుంచి మరో వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించారు. ఆనాటి నుంచి నేటి వరకు.. సిద్దిపేట, చింతమడకకు ఎవరు రావాలన్నా.. అదేదో ప్రైవేటు ప్రాపర్టీలాగా, కేజీఎఫ్‌లాగా ఆంక్షలు విధిస్తున్నారు. తెలంగాణ ప్రజలు ఎవరి ఆంక్షలకు భయపడరు. తెలంగాణలో ఏ ఊరూ ఎవరి జాగీరు కాదు. త్వరలోనే కొంతమంది భరతం పడతా. ప్రస్తుతం కుటుంబాన్ని దూరం చేశారనే తీవ్ర బాధ, దుఃఖంతో ఉన్నా. అండగా నిలిచిన చింతమడక గ్రామస్థులకు ధన్యావాదాలు తెలియజేస్తున్నా'' అని కవిత అన్నారు.

# స్థానిక ఎన్నికల సన్నద్ధత ప్రణాళిక

హైదరాబాద్: రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ప్రణాళికను పంచాయతీరాజ్ శాఖ ఆదివారం విడుదల చేసింది. దీనికి అనుగుణంగా రిజర్వేషన్ల ఖరారు మార్గదర్శకాలు, ఇతర అంశాలను ఇందులో పేర్కొంది. తెలంగాణలో 12,760 పంచాయతీలు, 1,12,534 వార్డులు, 565 జడ్పీటీసీలు, 5,763 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ప్రత్యక్ష ఎన్నికల అనంతరం పరోక్షంగా 565 మండల పరిషత్‌లు, 31 జిల్లా పరిషత్‌లకు ఛైర్‌పర్సన్ల ఎన్నికలను నిర్వహిస్తామని పేర్కొంది.

**రిజర్వేషన్ల ప్రక్రియ ఇలా..**

* తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వే (ఎస్ఈఈఈపీసీ) ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారు.
* ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల మేరకు రిజర్వేషన్లు కల్పిస్తారు.
* టీపీఆర్ (తెలంగాణ పంచాయతీరాజ్) చట్టం, 2018 ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు జడ్పీ ఛైర్‌పర్సన్, ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచి, వార్డు సభ్యుల స్థానాల్లో రిజర్వేషన్లు కల్పిస్తారు.
* షెడ్యూల్డ్ ఏరియాలో ఎంపీటీసీ, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఎస్టీల జనాభా దామాషాలో 50 శాతం తగ్గకుండా ఖరారు చేస్తారు. 100 శాతం ఎస్టీ గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, వార్డు సభ్యుల పదవులన్నీ వారికే రిజర్వ్ చేస్తారు.

**అధికారులకు బాధ్యతలు..**

* జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి కల్పన కమిషనర్ ఖరారు చేస్తారు. జడ్పీటీసీ, మండల పరిషత్ అధ్యక్ష స్థానాలకు కలెక్టర్.. ఎంపీటీసీ, సర్పంచి పదవులకు ఆర్డీవో.. వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవో ఖరారు చేస్తారు.

**కేటాయింపు ప్రక్రియ..**

* గత ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించిన సీట్లను ఈ సారి మినహాయించి, మిగిలిన వాటిలో ఆయా వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తారు.
* ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీలలో 50% సీట్లు మహిళలకు కేటాయిస్తారు. గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన సీట్లను మినహాయించి, మిగిలిన వాటికి లాటరీ పద్ధతి ద్వారా ఈ రిజర్వేషన్లను ఖరారు చేస్తారు.
* ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించిన తర్వాత మిగిలిన సీట్లను జనరల్ (అన్ రిజర్వ్‌డ్)గా గుర్తిస్తారు.

## సగం మంది నిందితులు పరారీలోనే..

(మొదటిపేజీ తరువాయి)

విదేశాల్లో ఉన్న నిందితుల సంగతి పక్కనపెడితే.. నెలల తరబడి ఇక్కడున్నవారూ చిక్కకపోవడంతో 'ఈగల్' సాగిస్తున్న పోరాటానికి అవరోధంగా మారింది. 2023లో నమోదైన కేసులకు సంబంధించి ఇంకా 1131 మంది పరారీలోనే ఉన్నారంటే పరిస్థితి అర్థమవుతోంది. తెలంగాణలో మత్తుమందుల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోతోంది. గంజాయి ముఠాలు సృష్టిస్తున్న అలజడి అంతా ఇంతా కాదు. ఇంజినీరింగ్, వైద్య కళాశాలలకు కూడా ఈ మహమ్మారి విస్తరించింది. ఒక్క 'ఈగల్' విభాగమే నెలకు సగటున రూ.10 కోట్ల విలువైన మత్తుమందులు స్వాధీనం చేసుకుంటోంది. హెరాయిన్, కొకైన్ మాత్రమే కాదు.. హైడ్రోపోనిక్స్ గంజాయి కూడా విదేశాల నుంచి దిగుమతవుతోంది. ఇటీవల శంషాబాద్ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు ఏకంగా రూ.12 కోట్ల విలువైన హైడ్రోపోనిక్స్ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా 'ఈగల్' పేరుతో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసింది.



## భద్రకాళి అమ్మవారికి హరిద్రాభిషేకం

ఓరుగల్లు భద్రకాళి అమ్మవారు పసుపు వర్ణంలో మెరిసిపోయారు. భక్తులు జగన్మాతను దర్శించుకొని పులకించిపోయారు. పిత్రు అమావాస్యను పురస్కరించుకొని ఆదివారం ఉదయం అర్చకుడు శేష ఆధ్వర్యంలో భక్తులు సమర్పించిన 27 కిలోల హరిద్ర (పసుపు) చూర్ణంతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. రాత్రి భద్రకాళి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు అంకుర్పారణ పూజలు జరిగాయి.

# 55 సంవత్సరాలకే కార్మికులను రిటర్మెంట్ చేస్తూ అన్యాయం చేస్తున్నారు

* **యూనియన్ మెంబర్స్ ప్రెసిడెంట్ చింతల నాగరాజు**

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ధర్మో కేబుల్ కంపెనీలు 55 సంవత్సరాలకే కార్మికులను రిటర్మెంట్ చేస్తూ అన్యాయం చేస్తున్నారని యూనియన్ మెంబర్స్ ప్రెసిడెంట్ చింతల నాగరాజు అన్నారు. 55 సంవత్సరాలకే కార్మికులను రిటర్మెంట్ చేస్తున్నారని యూనియన్ తరపున జాయింట్ కమిషన్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్ రెడ్డి కి ఫిర్యాదు చేయగా శనివారం జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్ రెడ్డి సమక్షంలో లేబర్ ఆఫీసులో మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కంపెనీ హెచ్ఆర్ శ్రీకాంత్ తో పాటు యూనియన్ మెంబర్స్ ప్రెసిడెంట్ చింతల నాగరాజు, సుందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మ కేబుల్ కంపెనీ పైన యాజమాన్యం పైన సీరియస్ అయ్యారు. అనంతరం చింతల నాగరాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కార్మికుల రిటైర్మెంట్ పై పోరాడుతున్న కంపెనీ యాజమాన్యం మాత్రం నిమ్మకు నీరు ఎక్కినట్లు ఏ మాత్రం చలనం లేకుండా మొండి వైఖరి ప్రవర్తిస్తుందన్నారు. 58 సంవత్సరాలు రిటైర్మెంట్ ఏజ్ అనేది మాండేటరీ మీరు ఎందుకు మూడు సంవత్సరాలు కార్మికులకు లాస్ చేస్తున్నారని కంపెనీకి ఇమ్మీడియేట్లీ నోటీసు



పంపించడం కూడా జరిగిందన్నారు. తప్పనిసరిగా 58 సంవత్సరాలు సర్వీస్ చేయవలసినదిగా కోరారు. ఎన్నో సంవత్సరాలనుంచి కొట్లాడుతున్నామని మీ సమస్యకు పరిష్కారం జేసీఎల్ సమక్షంలో సమస్య పరిష్కారం అవుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి ఆఫీసర్స్ ఉండడం వలన పేద కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వము పేదల కోసం పనిచేసే ప్రభుత్వం అన్ని నారాజు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ ఆర్ శ్రీకాంత్ , యూనియన్ ప్రెసిడెంట్ చింతల నాగరాజు, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి , బాడీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీం కాలనీవాసుల పాదయాత్ర ఆవాజ్, సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ సంపూర్ణ మద్దతు



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండల పరిధిలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతంలో సుమారు ఐదు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వం స్థల హక్కు పత్రము, వారి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని ఈనెల 22న సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వాసుల పాదయాత్ర సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆవాజ్ పట్టణ కార్యదర్శి, సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వేసుకొని బతుకుతున్న వారికి ప్రభుత్వం గుర్తించడంలో వైఫల్యం చెందుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి స్థలం ఇల్లు ఇస్తామని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం పూర్తిగా వైపని చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని పోరాటాలు చేసిన పాలకులకు చీమకుట్టినట్లుగా కూడా ఉండటం లేదని వారు అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతిని తక్షణమే కొమరం భీం కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని ఆయన ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు.

## ఓజి మూవీ బెన్ఫిట్ షో టికెట్
# రూ.1,29,999లకు వేలం

* **వేలంలో దక్కించుకున్న ఆముదాల పరమేష్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పవన్ కళ్యాణ్ నటించిన (ఓజీ) మూవీ సెప్టెంబర్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస థియేటర్లో జన సేన పార్టీ నాయకులు బెనిఫిట్ షో టికెట్ వేలం వేయగా రూ.1,29,999లకు పవన్ కళ్యాణ్ వీర అభిమాని ఆముదాల పరమేష్ దక్కించుకున్నారు. వారిని జనసేన పార్టీ నాయకులు పూలమాలవేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఓజీ మెమొంటో ను జబర్దస్త్ వినోదిని చేతుల మీదగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పర్నే శివారెడ్డి,తొర్పునూరి లింగస్వామి మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ (ఓజీ) సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతున్న సందర్భంగా బెనిఫిట్ షో మొదటి టికెట్ ను వేలంపాటలో కైవసం చేసుకున్న ఆముదాల పరమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. వేలంపాటలో వచ్చిన డబ్బులను స్టేట్ జనసేన పార్టీ కార్యాలయముకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ వేలంపాట కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి నెలలో అమావాస్య సందర్భంగా ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న వారందరికీ భక్తాంజనేయ స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మంచికంటి భాస్కర్, బొబ్బిల్ల రాజు ముదిరాజ్, మునుకుంట్ల సత్యనారాయణ, సోమారపు సత్తయ్య, సిలివేరు శ్రీశైలం, గుజ్జుల రవీందర్ రెడ్డి, ఉష్కాగుల రమేష్, ఎర్రోజు యజ్ఞమాచారి, బత్తుల రమేష్, ఊడుగు శ్రీను, ఊడుగు నరసింహ, రాజాపేట శివ చారి, వీరమల్ల యాదయ్య, చెవగోని మహేష్ గౌడ్ తదితర భక్తులు పాల్గొన్నారు.



## తెలంగాణ మహిళల సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా
# బతుకమ్మ పండుగ

* **రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్**

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ మహిళల సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో స్కూల్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి బతుకమ్మ కు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి, వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థినిలు బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు, ఆయమ్మలకు బతుకమ్మ దసరా పండుగలకు కానుకగా సిఎంఆర్ గిఫ్ట్ కూపన్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా కె.ఎం.ప్రతాప్ మాట్లాడుతూ పండుగ రోజున ప్రతి ఒక్కరూ కొత్త దుస్తులు ధరించాలనే ఆకాంక్షతో సీఎంఆర్ గిఫ్ట్ కూపన్లను ఇవ్వడం జరిగిందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్, ప్రధానోపాధ్యాయురాలు ప్రేమావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భవానీ దీక్షలతో భక్తి భావం..

* **పౌరాదేవి పీఠాధిపతి శేఖర్ మహారాజ్**
* **కొండారెడ్డిపల్లి తాండాలో భోగ్ భండార్**

అందోలు, ప్రజాస్ఫూర్తి: గిరిజనులు భవానీ దీక్షలు చేపట్టడం వల్ల భక్తి భావన పెంపొందడమే కాకుండా మనశ్శాంతి లభిస్తుందని పౌరాదేవి పీఠాధిపతి శేఖర్ మహారాజ్ అన్నారు. అందోలు మండలం కొండారెడ్డిపల్లి తాండాలో భవానీ దీక్ష చే పట్టిన స్వాములు నిర్వహించిన భోగ్ భండార్ కార్యక్రమానికి హజరై ప్రసంగించారు. దీక్షను నియమ నిష్టలతో చేపట్టడం వల్ల చెడుకు దూరంగా ఉంటామన్నారు. ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. చెడు ఆలవాట్లకు దూరంగా ఉండి దీక్షలు చేపట్టడం వల్ల గిరిజనుల్లో మార్పు వస్తుందన్నారు. దీక్షను నియమ నిష్టలతో చేపట్టాలన్నారు. విఠల్ మహారాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గిరిజనులు భవానీ దీక్షలు చేపట్టడం వల్ల భక్తి పెరుగుతుందన్నారు. మనమంతా ఒక్కటేనన్న భావన కలుగుతుందన్నారు. భగవంతుడిని నమ్ముకోవడం వల్ల మనకు ఆత్మస్థైర్యం పెరుగుతుందని



అన్నారు. భవానీ ఆలయం వద్ద భోగ్ భండార్ నిర్వహించి అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. దీక్షలు చేపట్టిన స్వాములు శేఖర్ మహారాజ్, విఠల్ మహారాజ్ ల ఆశీర్వాదం తీసుకున్నారు. సుమారు 150 మంది స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. బాల్ సింగ్, పందరి నాయక్, జైపాల్ నాయక్, హరిసింగ్ లతో పాటు పలువురి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన
# ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు. వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో ఎంత మంది ఆపరేషన్ లకు ఎంపిక అవుతున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించడమే కాకుండా స్వయంగా భోజనం వడ్డించారు. అక్కడే అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో 8 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించామని గుర్తు చేశారు. అందులో 5,789మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 1,248మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఊర చెరువు సుందరీకరణకు రూ.3.1కోట్ల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుందరీకరణలో భాగంగా చెట్ల తొలగింపు, చెరువు కట్ట పటిష్టమయ్యే పనులు, కట్ట వెడల్పు పనులతో పాటు గ్రీనరీ రైలింగ్ వివిధ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా



మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో రూ.15లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ రజక కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్, నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కోయడ సైదులు గౌడ్, కామిశెట్టి భాస్కర్, బాబా షరీఫ్, బొబ్బిళ్ళ మురళి, ఉప్పు భద్రయ్య,సంద గళ్ళ సతీష్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, కంచరకుంట్ల రాంరెడ్డి, గంగ రాములు, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఎండి హన్ను భాయ్, గోశిక వినయ్, వీరమల్ల సత్తయ్య, కరీం, తొర్పునూరి రవి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట యోధుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళి



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ పోరాట యోధుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి యువజన నాయకులు జల్దా లక్ష్మి నాథ్ పాల్గొని పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నివాళ్ళులర్పించిన వారిలో స్థానిక నాయకులు మీసాల సత్యనారాయణ, నీలగిరి, తిమ్మయ్య, విజయ్, శ్రీధర్, రామ్ చందర్, శేఖర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కీ ఘన నివాళి



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ పోరాట యోధుడు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జగద్గిరిగుట్ట పద్మశాలి సంఘం అద్వర్యం లో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ లతో పాటు నాయకులు పొట్టిగారి రఘునందన్ , పద్మశాలి సంఘం నాయకులు పాల్గొని బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిన మహనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు మునిపల్లి జనార్దన్, రుద్ర అశోక్, పల్లె దత్తాత్రేయ, మాయకోటి ప్రభాకర్, జగద్గిరిగుట్ట పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న కొండూరు రోడ్డులోని లక్ష్మీ స్టీల్ ఎంపోరియం యజమాని డాకోజి యాదగిరి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం మృతుని ఇంటికి వెళ్లి యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా తంగడపల్లి రోడ్డులో ఇటీవల మరణించిన పబ్బు శివకుమార్ గౌడ్ ఇంటికి వెళ్లి, శివకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చీరిక అంజిరెడ్డి ఇటీవల మృతి చెందగా, అంజిరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు పరామర్శించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్, నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కోయడ సైదులు గౌడ్, కామిశెట్టి భాస్కర్, బాబా షరీఫ్, బొబ్బిళ్ళ మురళి, ఉప్పు భద్రయ్య,సంద గళ్ళ సతీష్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, కంచరకుంట్ల రాంరెడ్డి, గంగ రాములు, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఎండి హన్ను భాయ్, గోశిక వినయ్, వీరమల్ల సత్తయ్య, కరీం, తొర్పునూరి రవి తదితరులు ఉన్నారు.



# బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో...

*** ముస్తాబాద్‌లో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ముస్తాబాద్‌లో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగింది. ఎంగిలి పూల బతుకమ్మతో ముస్తాబాద్ మండలం మారుమోగింది. మహిళలు ఉదయం వేళ తీరొక్క పువ్వులను కోసుకొచ్చి. ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రంగు రంగుల పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని కూడళ్ల వద్ద బతుకమ్మలను ఏర్పాటు చేశారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో.., చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ, రామ రామ ఉయ్యాలో, రామనే శ్రీ రామ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం రాత్రి బతుకమ్మలను స్థానిక కుంటలు, చెరువుల్లో నిమ్మజనం చేశారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

నిరుపేదలకు వరం..

## సీఎం సహాయనిధి

*** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకోలేని పేదల నిరుపేదల పాలిట వరం సీఎం సహాయనిధి అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన గోరుకంటి శ్రీనివాస్ కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు మేరకు రూ.60వేల విలువైన చెక్కు మంజూరైంది. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ గా వ్యవహరిస్తుందన్నారు. అనారోగ్యాలకు గురైన నిరుపేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ గారు మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షుడు చేవెల్లి శివకృష్ణ, బొడిగె ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా
## ఎంగిలి పూల బతుకమ్మ పండుగ



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం శ్రీ సీతారామ హనుమాన్ శివాలయం, కూలీలైన హైస్కూల్ వెనుక ప్రాంగణంలో ఎంగిలి పూల బతుకమ్మ పండుగను తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక అని పేర్కొన్నారు. ఎంగిలి పూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను ఆరాధించే గొప్ప సంస్కృతి తెలంగాణదని అన్నారు.ఈ వేడుకలో మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, జీ. తిరుపతి, రామకృష్ణ, వాసు, రజనీకాంత్, రాజు తిరుపతి, కాళీ, రూప బండారి, సౌజన్య, మునిగ సుజాత, సృజన, రాజ్యలక్ష్మి, స్రవంతి, సంధ్య, రజిత, పద్మ, ఎం. సుజాత తదితరులు పాల్గొన్నారు. బస్తీ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై పండుగను సందడిగా జరిపారు.

## శిల్పా బృందావనం కాలనీలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్పా బృందావనం కాలనీలో ఎర్రబెల్లి రజనీ ఆధ్వర్యంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ఆదివారం ఉత్సాహంగా మొదలయ్యాయి. తెలంగాణ సాంప్రదాయ పండుగలో తొలిరోజు జరుపుకునే ఎంగిలి పూల బతుకమ్మను మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాధవి, పద్మ, సౌజన్య, షాలిని, వినీలా, సరస్వతి, మైథిలి, రాధిక, బేబీ ఆయిషి, దివిషా, అర్చన, తదితరులు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్సాన్ పల్లిలో ఈ నెల 29న సద్దుల బతుకమ్మ..

*** గ్రామ పురోహితులు ఆనంద్ శర్మ**
*** గ్రామస్తుల సమక్షంలో పండుగలు తేదీల నిర్ణయం...**

అందోలు, ప్రజాస్ఫూర్తి: పూలను పూజించే పండుగ బతుకమ్మ. ఆడ బిడ్డలందరూ అత్తారింటి నుంచి పుట్టింటికి చేరి తీరొక్క పూలను సేకరించి ఆనందంగా అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. ప్రతి ఏడాది ఈ బతుకమ్మ పండుగ మహాలయ అమావాస్య రోజు నుంచి ప్రారంభమై.. 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ క్రమంలో ఈ ఏడాది బతుకమ్మ, దసరా పండుగల తేదీలను కన్ సాన్ పల్లి గ్రామ పురోహితులు ఆనంద్ శర్మ ప్రకటించడం జరిగింది. ఆదివారం గ్రామంలోని ఈశ్వరాలయం వద్ద గ్రామ పెద్దల సమక్షంలో పండుగలు జరుపుకునే తేదీల వివరాలను నిర్ణయించారు. ఈనెల(సెప్టెంబర్) 21న బతుకమ్మ పండుగ ప్రారంభంలో భాగంగా ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మ, పెత్తర అమావాస్య, 22న(సోమవారం) దేవి శరన్నవరాత్రులు ప్రారంభం అవుతుందని తెలిపారు. 27న శనివారం అట్ల బతుకమ్మ ( చిన్న బతుకమ్మ ),



29న సోమవారం సద్దుల బతుకమ్మ (పెద్ద బతుకమ్మ ) పండుగ , అక్టోబర్ 02 న(గురువారం) విజయ దశమి (దసరా పండుగ) పడమర దిక్కున నిర్వహించడం జరుగుతుందని పురోహితులు ఆనంద్ శర్మ తెలిపారు.

## ప్రత్యేక ఆకర్షణగా ఎంగిలి పూల మొక్క బతుకమ్మ





ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఆదివారం ఉత్సాహంగా మొదలయ్యాయి. తెలంగాణ సాంప్రదాయ పండుగలో తొలిరోజు జరుపుకునే ఎంగిలి పూల మొక్క బతుకమ్మను ఈసారి ఒక చిన్నారి వినూత్నంగా తీర్చిదిద్దింది. కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ప్రకృతి హరిత దీక్షురాలు నైనిక రజువా సాధారణ పూలతో కాకుండా పర్యావరణానికి తోడ్పడే నూరు వరహాల మొక్కతో పాటు తంగేడు పువ్వులు ఉపయోగించి ప్రత్యేకమైన మొక్క బతుకమ్మను రూపొందించింది. ఈ కొత్త ఆలోచన కేవలం ఆకర్షణీయంగానే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. ప్రధాని నరేంద్ర మోడీ చే మన్ కీ బాత్ లో ప్రశంసలు అందుకున్న కె ఎన్ రాజశేఖర్ మొక్కల రాజశేఖర్ వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న నైనిక రూపొందించిన ఈ ప్రత్యేకమైన బతుకమ్మపై అందరినీ ఆకర్షించింది. చిన్నారి ఆలోచనకు ప్రశంసల వర్షం కురిసింది. ఈ బతుకమ్మ సంబరాల్లో నైనిక కుటుంబ సభ్యులు సంధ్య, ఝాన్సీరాణి, చిన్నారులు శాన్వి, వైశాలి, అనన్య, జాను, ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు





ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ప్రపంచమంతా పూలతో పూజలు జరిగితే, పూలకే పూజ చేసే విశిష్ట సంస్కృతి మన తెలుగు జాతి వారసత్వం. ప్రకృతిని ఆరాధించే మహోన్నతమైన ఆచారానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ శోభాయమానంగా ప్రారంభమైంది. అమావాస్యతో మొదలై దుర్గాష్టమి వరకు కొనసాగే ఈ పండుగలో మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు సుందరంగా అలంకరించి ఆరాధించారు.ఈ సందర్భంగా ఇల్లందు పట్టణంలోని వాడవాడలలో బతుకమ్మ వేడుకలు



ఉత్సాహంగా సాగాయి. ఆదివారం స్థానిక శుభోదయం హై స్కూల్ ప్రాంగణం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద 17, 18 వార్డుల మహిళలు, చిన్నారులు బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో, భక్తి గీతాలతో ఆనందోత్సాహంగా సంబరాలను జరుపుకున్నారు. ఈ యొక్క బతుకమ్మ పండుగ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, మిర్యాల ఫౌండేషన్ వారు లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. అనంతరం బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించి తీసుకొచ్చినటువంటి మహిళా సోదరీమణులకు ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, కందె రమేష్,యెలుగూరి మధుబాబు, గందె సురేష్, సైఫా రాజశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, వ్యామసాని రవి, గౌరిశెట్టి నగేష్, మనోహర్, పుల్లఖండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ

## అభివృద్ధే ధ్యేయం

*** రెండు ఊటభావులు, మహిళ భవనం ప్రారంభం**
*** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మునుగోడు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో నీటి ఎద్దడి నివారించడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో రూ.60లక్షల నిర్మాణ వ్యయంతో అభివృద్ధి చేసిన రెండు ఊట బావులను ఆదివారం ప్రారంభించారు. వీటి నిర్మాణానికి సహకరించిన ఐఓసీఎల్ సిబ్బందికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. అదేవిధంగా గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా భవనంను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, ఆందోల్ మైసమ్మ దేవస్థానం అధ్యక్షులు చిలుకూరి మల్లారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అర్థ వెంకటరెడ్డి, ఐఓసీఎల్ సిబ్బంది, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వాహనాల మెకానిక్లకు ప్రభుత్వం అండగా నిలవాలి

*** భీమా సౌకర్యం – సబ్సిడీ రుణాలు అందించాలి**
*** ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భారీ వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని కోరారు. లక్ష్మీదేవిపల్లి మండలం పాలకేంద్రం ఏరియాలో ఆదివారం జరిగిన కొత్తగూడెం ఏరియా వాహన మెకానిక్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో జమలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానిక్లకు స్థిరమైన ఆదాయ భరోసా లేకపోవడం వల్ల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, రోజువారీ అరకొర ఆదాయం కడుపునింపడానికే సరిపోవడంలేదని, కార్పొరేట్ కంపెనీల రాకతో అనేకమంది ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

నైపుణ్యాభివృద్ధికి ఉచిత శిక్షణ, ఆధునిక పరికరాల కొనుగోలుకు బ్యాంకుల ద్వారా వంద శాతం సబ్సిడీ రుణాలు, ప్రభుత్వం భీమా సౌకర్యం, విధి నిర్వహణలో మృతి చెందిన మెకానిక్ల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించాలి. ఈ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకోసం దశలవారీగా ఆందోళనలు చేపడతామని జమలయ్య స్పష్టం చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు గెద్దాడు నగేష్, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి, ఎండి యూసుఫ్, తోట రాజు, అలాగే యూనియన్ నాయకులు గౌస్, అంజిరెడ్డి, అన్వర్ ఖాన్, నాగబాబు, కృష్ణ, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నా కుటుంబం నుంచి నన్ను దూరం చేసిన వాళ్లను వదలను: కవిత



సిద్దిపేట: చింతమడకలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భావోద్వేగానికి లోనయ్యారు. ''చింతమడక గ్రామం అంటే చరిత్ర సృష్టించిన గ్రామం. కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం కావాలని ముందడుగు వేశారు. అందుకే ఈరోజు మనకు ప్రత్యేక తెలంగాణ వచ్చింది. చింతమడక మట్టి నుంచి ఒక ఉద్యమం మొదలై చరిత్ర సృష్టించింది. చాలా ఏళ్లుగా నేను చింతమడకకు రాలేదు.. ప్రత్యేక పరిస్థితుల్లో కూడా మీ ఆహ్వానం మేరకు వచ్చాను. చిన్నప్పటి నుంచి ఈ గ్రామంలో కులాలు, మతాలకు అతీతంగా పండగలు చేసుకునే వాళ్లం. చింతమడక ఏదైతే నేర్పించిందో అదేవిధంగా అన్ని కులాలను కలుపుకొని పోతున్నా. ఈనేల ఇచ్చిన ధైర్యంతోనే రాష్ట్రం మొత్తం తిరిగి బతుకమ్మ నిర్వహించా. 2004లో ఉద్యమం మొదలైన తర్వాత కేసీఆర్.. మరొకరిని తీసుకువచ్చి ఇక్కడ పెట్టారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు మీ అందరికీ తెలిసిందే.. సిద్దిపేట రావాలన్నా చింతమడక రావాలన్నా ఆంక్షలు ఉన్నాయి. ఇప్పుడు నేను వస్తున్నప్పుడు కూడా ఆంక్షలు ఉన్నాయి. కొందరు సిద్దిపేట, చింతమడక తమ ప్రైవేట్ ప్రాపర్టీలా వ్యవహరిస్తున్నారు. చింతమడక చిరుత పులులను కన్నది. రాజకీయంగా ఆంక్షలు పెడితే మళ్లీ ఇక్కడకు వస్తాం. కేసీఆర్‌కు మచ్చ తెచ్చే పనులు కొందరు చేశారు. ఇదే విషయం నేను చెబితే నన్ను బద్నాం చేశారు. నా కుటుంబం నుంచి నన్ను దూరం చేసిన వాళ్లను వదలను. ఈ గడ్డ ఎవరి జాగీరూ కాదు.. ఆంక్షలు పెడితే మళ్లీ మళ్లీ వస్తా. కుటుంబానికి దూరం చేశారు అన్న బాధలో ఉన్నా. దుఃఖంలో ఉన్న నన్ను మీరంతా గౌరవించారు.. మీ అందరికీ రుణపడి ఉంటా'' అని కవిత అన్నారు.



## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

హన్మకొండ: తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా మొదలయ్యాయి. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో హనుమకొండ వేయి స్తంభాల ఆలయం వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మంత్రులు భట్టి విక్రమార్క జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పూలనే దైవంగా పూజించే విష్టమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. రంగురంగుల పువ్వులతో మహిళలు బతుకమ్మలు పేర్చారు. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క బతుకమ్మ పాటపాడి ఆకట్టుకున్నారు. మరోవైపు తెలంగాణ భవన్, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

## ఇదే నా మరణ వాంగ్మూలం.. మాజీ డీఎస్పీ నళిని బహిరంగ లేఖ

భువనగిరి: తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన డీఎస్పీ నళిని రాష్ట్ర ప్రజలకు రాసిన బహిరంగ లేఖ సంచలనంగా మారింది. 'మరణ వాంగ్మూలం' అంటూ ఫేస్‌బుక్‌లో ఆమె పోస్టు చేశారు. తన ఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా ఆందోళనకరంగా ఉందని, రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నానని లేఖలో పేర్కొన్నారు. '' నా జీవితం ముగియబోతోంది. సాయం కోసం నేను సీఎంకు పెట్టిన దరఖాస్తు బుట్టదాఖలైంది. ఇప్పటి వరకు నన్ను ఏ నాయకుడూ సన్మానించలేదు. నేను చనిపోయాక రాజకీయ లబ్ధి కోసం నా పేరు వాడుకోవద్దు. ప్రధాని మోదీని కలవలేకపోయాను. నా మరణానంతరం నా లక్ష్య సాధన కోసం మోదీ ఏమైనా చేయాలి. నేను స్థాపించిన వేదామృతం ట్రస్టుకు సాయం చేయాలి. వచ్చే జన్మలో మోక్ష



సాధన కోసం ప్రయత్నిస్తా.'' అని నళిని తన లేఖలో పేర్కొన్నారు.

## దిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యామ్‌పై వాదనలు వినిపిస్తాం



* మంత్రి ఉత్తమ్

సూర్యాపేట: ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక మని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఆయన పర్యటించారు. పాలకవీడు మండలంలో జవహర్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రేపు దిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యామ్‌పై వాదనలు వినిపిస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో కూలిపోయే కాళేశ్వరం కట్టారని చెప్పారు. దీనిపై విచారణ జరుగుతోందని.. అది పూర్తయిన తర్వాత చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా సాధించి తీరుతామని తెలిపారు.

## ఇల్లందు లో కుండపోత వర్షం

* ఉరుములు మెరుపులతో కురిసిన వాన

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సూర్యుడు ప్రతాపంతో ప్రజలను ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఆ తర్వాత ఒక్క సారిగా ఆకాశంలో మేఘావృతమై ఉరుము లు మెరుపులతోకూడిన కుండపోత వర్గం కురిసింది. వర్షంతో ఉక్కపోత నుంచి ప్రజలు ఉపశమనం పొందారు. భారీ వర్షంతో పట్టణంలోని ప్రధాన రహదారులు మొత్తం నిర్మానుష్యంగా మారాయి. పురవీ ధులు జలమయంగా మారాయి. వరుణుడి ప్రతాపంతో భారీగా కురుస్తున్న వర్షం వల్ల ఆడపడుచుల పూల పండుగ ఆటంకం ఏర్పడింది. తీరక పూలతో అందంగా పేర్చు కున్న బతుకమ్మలతో ఆటపాటలతో సందడి చేద్దామనుకునే ఆడబిడ్డలు కాసింత నిరు త్సాహపడుతున్నారు. ఈ నేపథ్యంలో



వరుణ దేవుడు శాంతించాలంటూ మహిళ లు వేడుకుంటున్నారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం



హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్, నాగోల్, మన్సూరాబాద్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, రామోజీ ఫిల్మ్‌సిటీ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడ్డారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పలు చోట్ల వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి. రాగల 3 రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అదే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. ఈనెల 25 నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. ఆ అల్పపీడనం దక్షిణ ఒడిశా.. ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈనెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 27 నాటికి అదే ప్రాంతంలో వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని వివరించారు.

## వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం

: హరీశ్‌రావు



హైదరాబాద్: వరద బాధితులకు సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సికింద్రాబాద్ పరిధి రాంగోపాల్‌పేట్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. వర్షాలతో ప్రజలు గల్లంతైన పరిస్థితి ఏర్పడటానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. సీఎం వైఖరి ఆయన హోదాను తగ్గించే విధంగా ఉందన్నారు. బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలాల పూడికతీత పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అంశంపై హరీశ్‌రావు స్పందించారు. బహిరంగంగా కాంగ్రెస్ కండువా మార్చుకుని పార్టీ మారలేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రభుత్వం నిధులు విడుదల చేసి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పంచాయతీలకు నిధులు లేక గ్రామాల్లో పాలన కుంటుపడిందని విమర్శించారు.

## గాజుల రామారంలో.. కబ్జా చేసినవారిలో నేతలు, ఉన్నతాధికారులు

: హైడ్రా కమిషనర్



హైదరాబాద్: గాజుల రామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని చెప్పారు. 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అధికారులతో స్థానిక నేతలు కుమ్మక్కై పేదలకు స్థలాలు విక్రయించారని పేర్కొన్నారు. 6 నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారన్నారు. కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు వివరించారు. ''పేదలు నివసిస్తున్న ప్రాంతాలను హైడ్రా తొలగించట్లేదు. వాణిజ్య షెడ్లు, కాంపౌండ్ గోడలు, గదులు నిర్మించిన వాటిని తొలగిస్తాం. కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకుని కంచె ఏర్పాటు చేస్తాం. రూ.13 వేల కోట్ల విలువైన 275 ఎకరాలకు పైగా భూమిని స్వాధీనం చేసుకుంటాం'' అని రంగనాథ్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మదర్ డైరీ రైతుల సమస్యలు పరిష్కరించాలి

* రైతుల దీక్షకు మద్దతిచ్చి మాట్లాడిన గొంగిడి మహేందర్ రెడ్డి...



యాదగిరిగుట్ట ,ప్రజా స్ఫూర్తి : సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న మదర్ డైరీ సమస్యలు పరిష్కరించి, పాడి రైతుల హామీలను వెంటనే అమలు చేయాలని డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఆదివారం చేపట్టిన మదర్ డైరీ పాడి రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపిన సందర్భంగా మాట్లాడారు. పలువురు చైర్మన్లు మాట్లాడుతూ పాల బిల్లులు ఇప్పటికీ ప్రతి సెంటర్ కి 7నుండి 8 బిల్లులు బాకీ పడ్డారని, తెలంగాణలో అతిపెద్ద ముఖ్యమైన పండుగ దసరా కి బాకీ పడ్డ బిల్లులను రైతులకు ఇస్తే రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తారన్నారు. రాజాపేట పాల చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ హాస్టళ్లకు మదర్ డైరీ పాలు మాత్రమే వినియోగించే వారిని కాగా, ప్రభుత్వ రంగ సంస్థ ఆయన విజయ డైరీ నుండి ఒకే ఒక జీవోతో 12000 లీటర్ల పాలు సరఫరా చేస్తున్నారన్నారు. విజయ పాలను ఆపి తిరిగి మదర్ డైరీ పాలను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరై గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం చరిత్రలో నిలవదు , పాడి రైతుల ఉసురు మంచిది కాదన్నారు ,యాదగిరిగుట్ట పవిత్ర పుణ్యక్షేత్రానికి గత 30 సంవత్సరాలుగా వస్తున్న నెయ్యిని నిలిపివేస్తే మదర్ డైరీ కి నెలకి ఒక కోటి 80 లక్షల రూపాయల సేల్స్ పడిపోతాయి ఇలా జరిగితే మదర్ డైరీ అతి కొద్ది కాలంలో మూతపడడం గ్యారెంటీ అని చెప్పడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల మీద చిత్తశుద్ధి ప్రేమ ఉంటే ఈ రెండు మూడు రోజుల్లో బాకీ పడ్డ పాల బిల్లులు వెంటనే వేసి వారి ఖాతాల్లో వేసి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరెక్టర్లు కస్తూరి పాండు, అలివేలు రంగారెడ్డి, మాజీ డైరెక్టర్లు దొంతిరి సొమి రెడ్డి, ఒగ్గు బిక్షపతి, సందిల భాస్కర్ గౌడ్, మారెడ్డి కొండల్ రెడ్డి, షర్టు తిరుమలేష్, గుంటి మధుసూదన్ రెడ్డి, పల్లె సంతోష్ గౌడ్ ఎర్ర గోకుల జస్వంత్, పులి చంద్రమౌళి ,వరిమడ్ల బాలకృష్ణ సోషల్ మీడియా కన్వీనర్ యమ జగదీష్ బాబు వివిధ గ్రామాల చైర్మన్లు పాడి సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు

# పాలస్తీనాను దేశంగా గుర్తించిన బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా

బ్రిటన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అమెరికా, ఇజ్రాయెల్‌ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. పాలస్తీనాను అధికారికంగా దేశంగా గుర్తించింది. బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ ఈ విషయాన్ని ప్రకటించారు. పాలస్తీనీయులు, ఇజ్రాయెల్ పౌరుల్లో శాంతిస్థాపన ఆశలను పునరుద్ధరించేందుకు, ద్విదేశ పరిష్కారం కోసం ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కెనడా, ఆస్ట్రేలియాలు సైతం ఈమేరకు ప్రకటన చేశాయి. గాజాలో కాల్పుల విరమణకు, ఐరాస సాయం అనుమతికి, దీర్ఘకాలిక శాంతికి ఇజ్రాయెల్ అంగీకరించకపోతే.. పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని జులైలోనే స్టార్మర్ ప్రకటించారు. ఇటీవల బ్రిటన్ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. స్టార్మర్ ప్రభుత్వ ప్రణాళికలను వ్యతిరేకించారు. ఈ విషయంలో ప్రధాని స్టార్మర్‌తో విభేదాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు 140కి పైగా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. త్వరలోనే ఫ్రాన్స్ తదితర దేశాలూ ఈమేరకు ప్రకటనలు చేయనున్నట్లు సమాచారం. పాలస్తీనాను దేశంగా గుర్తించే విషయంలో బ్రిటన్ తదితర దేశాల ప్రణాళికలను అమెరికా, ఇజ్రాయెల్ దేశాల ప్రతినిధులు ఇప్పటికే ఖండించారు. ఉగ్రవాదంతోపాటు 2023 అక్టోబరు 7నాటి దాడుల విషయంలో హమాస్‌కు బ్రిటన్ బహుమతి ఇచ్చినట్లు ఇజ్రాయెల్ విదేశాంగశాఖ విమర్శించింది.




## ఆ ఊర్లో బిడ్డ పుడితే.. 'సిరి' గంధపు వేడుక!

పట్నా: బిడ్డ పుట్టినప్పుడు ఇంట్లో సంబరాలు సాధారణం. ఈ విషయంలో బిహార్‌లోని పకౌలీ గ్రామం ప్రత్యేకంగా నిలుస్తోంది. శిశువు జన్మించినప్పుడు.. ముఖ్యంగా ఆడపిల్ల పుట్టినప్పుడు కుటుంబ సభ్యులు గంధపు మొక్కను నాటుతారు. పిల్లలతో పాటే దాన్ని పెంచుతారు. వారి విద్య, వివాహ అవసరాల కోసం భవిష్యత్తులో ఆ గంధం చెట్టును విక్రయిస్తారు. నాలుగు వేల జనాభా కలిగిన ఈ గ్రామంలో 700 ఇళ్లు ఉన్నాయి. దాదాపు ప్రతి ఇంటి ముందు ఈ చెట్లు కనిపిస్తాయి. 900 గంధపు వృక్షాలు ఉన్నట్లు అంచనా. నర్సరీల్లో పెంచినవి కాకుండా.. సహజసిద్ధంగా పెరిగే గంధం మొక్కలను గ్రామస్థులు సేకరిస్తారు. ఇక్కడి నేల సైతం గంధపు చెట్ల పెంపునకు అనుకూలంగా ఉంది. అవి ఎండిపోకుండా, ఎవరూ ఎత్తుకెళ్లకుండా



కంటికి రెప్పలా సంరక్షిస్తారు. పూర్తిగా ఎదిగిన చెట్టు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు పలుకుతుందని.. హరియాణా వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తుంటారని గ్రామస్థులు తెలిపారు. సువాసన కలిగిన ఈ చెట్ల కలపను చర్మసంరక్షణ ఉత్పత్తులు, ఆయా కార్యక్రమాల్లో ఉపయోగిస్తుంటారు.

## 'కౌన్ బనేగా కరోడ్‌పతి'.. రూ.50లక్షలు గెలుచుకున్న కార్పెంటర్

జలంధర్: బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరించే 'కౌన్ బనేగా కరోడ్‌పతి ఇటీవల షోలో పంజాబ్‌లోని జలంధర్‌కు చెందిన ఓ యువకుడు స్థానికంగా అరుదైన ఘనత సాధించాడు. వడ్రంగి వృత్తిలో ఉన్న అతను వ్యూహాత్మకంగా వ్యవహరించి రూ.50లక్షలు గెలుచుకున్నాడు. తన కుటుంబంతోపాటు గ్రామస్థులతో ఔరా అనిపించుకున్నాడు. జలంధర్‌లోని హుస్సేన్‌పుర్‌కు చెందిన చందర్‌పాల్ ఓ కార్పెంటర్.. చిన్నప్పటి నుంచి కష్టపడేతత్వం. జీవితంలో ఏదైనా సాధించాలనే తపన, పట్టుదలతో ఉండేవాడు. సాధారణ విద్య అభ్యసించినప్పటికీ వివిధ అంశాలపై విషయ పరిజ్ఞానం పెంచుకునేందుకు ప్రయత్నించేవాడు. కేబీసీలో అడుగుపెట్టాలని ఐదేళ్లుగా ప్రయత్నించి చివరకు హాట్‌సీట్‌ను చేరుకొని తన కల సాకారం చేసుకున్నాడు. అక్కడ ఎదురైన కఠిన ప్రశ్నలకు



ఆడియన్స్ పోల్, 5050 వంటి లైఫ్‌లైన్లను వాడుకొని రూ.50లక్షలను కైవసం చేసుకున్నాడు. కేబీసీ కోసం ప్రయత్నిస్తున్నట్లు ఎవరికీ చెప్పలేదని, తెలిస్తే ప్రతికూలంగా స్పందిస్తారనే భయంతో రహస్యంగా చదివే వాడినని చందర్‌పాల్ వివరించాడు. ఇక్కడకు వచ్చేవారిలో అనేకమంది ఉన్నత విద్యావంతులు ఉన్నారని, కానీ, తనలాంటి వారికి కూడా అవకాశం లభించడం గొప్ప విషయమన్నారు. తనకు వచ్చిన ఈ డబ్బును పిల్లల చదువుతోపాటు తన వ్యాపార విస్తరణకు ఉపయోగిస్తానన్నాడు. ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధ్యమేనని చెబుతున్న చందర్‌పాల్ మాటలు ఎంతోమంది యువతకు స్ఫూర్తిని కలిగిస్తున్నాయి.

## ఏక్‌నాథ్ శిందే 'ఎక్స్' హ్యాక్..
# పాక్, తుర్కియే జెండాలు పోస్టు



మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేకు చెందిన ఎక్స్ ఖాతా హ్యాక్ అయింది. ఈ క్రమంలో హ్యాకర్లు ఆయన అకౌంట్‌లో పాకిస్థాన్, తుర్కియే దేశాల జెండాలు ఉన్న పోస్టులను షేర్ చేయడం కలకలం రేపుతోంది. ఆసియా కప్‌లో భారత్ పాక్‌ల మధ్య నేడు మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో శిందే ఖాతా నుంచి ఆ దేశాల ఫొటోలను పోస్టు చేయడం ఆందోళన రేకెత్తిస్తోంది. శిందే కార్యాలయం దీన్ని వెంటనే గుర్తించి అప్రమత్తమైంది. సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం కూడా ఇచ్చింది. దాదాపు 30-45 నిమిషాల తర్వాత అకౌంట్ తిరిగి సాధారణ స్థితికి వచ్చిందని కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఎలాంటి సున్నితమైన సమాచారం బయటకు వెలువడలేదని వెల్లడించింది. ఇక ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల ఉన్నతస్థాయి వ్యక్తుల సోషల్ మీడియా హ్యాండిల్స్ హ్యాకింగ్‌కు గురి కావడం తీవ్ర కలకలం రేపుతుంది.

## తేజస్వీ ర్యాలీలో మోదీ తల్లికి అవమానం: భాజపా ఆరోపణలు

ప్రధాని మోదీ తల్లిపై ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ర్యాలీలో కొందరు వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ భాజపా ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ యాత్రలో కూడా ఆమెకు అవమానం జరిగిందంటూ ఆరోపించింది. ఎన్నికల నేపథ్యంలో తేజస్వీ యాదవ్ 'బిహార్ అధికార్ యాత్ర' చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని భాజపా ఆరోపించింది. 'తేజస్వీ తన ర్యాలీలో ప్రధాని మాతృమూర్తిని అవమానించాడు. ఆర్జేడీ కార్యకర్తలు దుర్భాషలాడారు. వారిని నిలువరించకపోగా తేజస్వీ వారిని ప్రోత్సహించాడు. తల్లులను, సోదరీమణులను అవమానించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ఆర్జేడీల ర్యాలీలు నిర్వహిస్తున్నాయి. బిహార్ ప్రజలు దీన్ని మరచిపోరు. వీటన్నింటికీ గట్టిగా బదులిస్తారు' అని రాసుకొచ్చింది. దీనికి తేజస్వీ మాట్లాడిన వీడియోను కూడా పంచుకుంది.





అయితే, భాజపా ఆరోపణలను ఆర్జేడీ నేతలు ఖండించారు. ఆ పార్టీ ఎమ్మెల్యే డా.ముఖేషన్ రౌషన్ మాట్లాడుతూ.. తేజస్వీ, కార్యకర్తలు ఎవరూ మోదీ తల్లిని అవమానించలేదన్నారు. వీడియోను మార్ఫింగ్ చేశారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర' పేరుతో రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రలో కొందరు కాంగ్రెస్ వ్యక్తులు మోదీ తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారంటూ భాజపా గతంలో ఆరోపణలు చేసింది. దీనిపై మోదీ కూడా స్పందించారు. ఆర్జేడీ కాంగ్రెస్‌లు నిర్వహించిన పలు సమావేశాల్లోను, వేదికల పైనా చనిపోయిన తన తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, ఆమెకు అవమానం జరిగిందంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తన తల్లికి మాత్రమే జరిగిన అవమానం కాదని, బిహార్ ప్రజలకు జరిగిన అవమానమని వ్యాఖ్యానించారు.



## అమ్మవారికి ఒక్కరోజే పూజలు..
# ఇక్కడ దసరా వేడుకలు ప్రత్యేకం!

ఆసన్‌సోల్: దసరా శరన్నవరాత్రుల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తుంటారు. కానీ, పశ్చిమ బెంగాల్‌లోని ఓ ఆశ్రమంలో మాత్రం ఒక్కరోజులోనే ఈ వేడుకలు ముగుస్తాయి. ఆసన్‌సోల్‌లోని ధేనువా గ్రామంలో తేజానంద బ్రహ్మచారి అనే సాధువు 1937లో దామోదర్ నది తీరాన కాళీకృష్ణ ఆశ్రమాన్ని స్థాపించారు. 1979లో ఆయనకు అమ్మవారు కలలోకి వచ్చారట. అప్పటినుంచి.. మహాలయ అమావాస్య రోజే దుర్గా విగ్రహానికి సప్తమి, అష్టమి, నవమి, దశమి పూజలు నిర్వహించడం ప్రారంభమైంది. ఆ రోజు నవపత్రిక (తొమ్మిది రకాల పత్రాలు)ను పవిత్ర జలాలతో అభిషేకించి విగ్రహం ముందు ఉంచి, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక్కడ కేవలం జయ, విజయలతో కూడిన అమ్మవారి విగ్రహాన్ని మాత్రమే ప్రతిష్ఠిస్తారు. పూజల అనంతరం నవపత్రికను నిమజ్జనం చేస్తారు. దర్శనం కోసం స్థానికుల విజ్ఞప్తి మేరకు విగ్రహాన్ని మాత్రం అక్కడే ఉంచుతారు. కానీ, ఎటువంటి పూజలు చేయరు. ధేనువాతోపాటు సమీప గ్రామాలు, బంకుడా, పురులియా వంటి జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు తరలివస్తారు.

## శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవాలి
# పామ్ బోండీకి ట్రంప్ సీక్రెట్ మెసేజ్!

తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ అటార్నీ జనరల్ పామ్ బోండీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఈ మేరకు ఓ పోస్టు పెట్టారు. అయితే ఈ పోస్టుపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బోండీకి ట్రంప్ వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. బహిరంగంగా పోస్టు పెట్టారంటూ నెటిజన్లు పేర్కొంటున్నారు. అసలేం జరిగిందంటే.. తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందంటూ పామ్ బోండీతో ట్రంప్ పేర్కొన్నారు. 'మనం ఇక ఆలస్యం చేయలేము. ఇది మన కీర్తి, విశ్వసనీయతను చంపేస్తుంది. వారు నన్ను రెండుసార్లు అభిశంసించారు. అభియోగాలు మోపారు. న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది' అని రాసుకొచ్చారు. మాజీ ఎఫ్‌బీఐ డైరెక్టర్ జేమ్స్ కోమీ, కాలిఫోర్నియా డెమొక్రటిక్ సెనెటర్ ఆడమ్ షిఫ్, న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్‌ను ఉద్దేశిస్తూ ఆయన ఈ పోస్టు పెట్టారు. కొంతకాలం నుంచి వీరితో ట్రంప్‌కు వైరం నడుస్తోంది. ఈ క్రమంలో





వారిపై చర్యలను తీసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ పోస్టు పెట్టినట్లుగా ఉంది. ట్రంప్ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బోండీకి వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. ఆయన ఆన్‌లైన్‌లో పెట్టి ఉంటారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే, దీని గురించి అమెరికా అధికారులు స్పందించలేదు. మరోవైపు బోండీని ప్రశంసిస్తూ ట్రంప్ మరో పోస్టు పెట్టారు. యూఎస్ అటార్నీ జనరల్‌గా ఆమె అద్భుతంగా పనిచేస్తోందన్నారు. కానీ, తన విధానాలను ముందుకు తీసుకెళ్లేందుకు వర్జీనియాలోని లిండ్సే హాలిగాన్ వంటి ప్రాసిక్యూటర్ అవసరమని అభిప్రాయపడ్డారు. ఆమెను యూఎస్ అటార్నీగా నామినేట్ చేస్తానని ప్రకటించారు. లిండ్సే అందరికీ సమాన న్యాయం చేస్తారని వ్యాఖ్యానించారు.

## పాక్ మళ్లీ కవ్వింపులు..
# నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు

ఆపరేషన్ సిందూర్ తర్వాత నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. కుప్వారాలోని నౌగామ్ సెక్టర్ వద్ద భారత్ పాక్ బలగాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. శనివారం సాయంత్రం ఎల్‌వోసీ వెంబడి పాక్ బలగాలు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపాయని అధికార వర్గాలు తెలిపాయి. వీటిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టినట్లు వెల్లడించాయి.



దాదాపు గంటపాటు సాగిన ఈ కాల్పుల్లో ఎవరికీ గాయాలు కాలేదని పేర్కొన్నాయి. తాజా ఘటనకు సంబంధించి భారత సైన్యం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

## కఠిన చర్యలు తప్పవు.. అఫ్గానిస్థాన్‌కు ట్రంప్ హెచ్చరికలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అఫ్గానిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. బగ్రామ్ ఎయిర్‌బేస్ ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్లు ఇటీవల ఆయన పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాన్ని తిరిగి ఇవ్వకపోతే అఫ్గాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటానని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్టు పెట్టారు. అఫ్గానిస్థాన్‌లోని బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను నిర్మించిన వారికి అంటే.. అమెరికాకు తిరిగి ఇచ్చేయాలని ట్రంప్ డిమాండ్ చేశారు. అలా చేయకపోతే.. తాను తీసుకునే నిర్ణయం చాలా కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఇదే విషయంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బగ్రామ్ ఎయిర్‌బేస్ స్వాధీనం చేసుకునే అంశంపై అఫ్గాన్‌తో చర్చలు జరుపుతామన్నారు. దాన్ని తిరిగి తీసుకుంటామని వారు అలా చేయకపోతే తాను ఏం చేస్తానో ఎవరూ ఊహించలేరని వ్యాఖ్యానించారు. ఎయిర్‌బేస్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా దళాలను అక్కడికి పంపుతారా అని ఈ సందర్భంగా ఓ విలేకరి ప్రశ్నించగా.. బదులిచ్చేందుకు ట్రంప్ నిరాకరించారు. చైనా అణు క్షిపణులు తయారు చేసే ప్రదేశానికి సమీపంలో ఉన్న అత్యంత వ్యూహాత్మకమైన బగ్రామ్ ఎయిర్ బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. చైనా అణ్వాయుధ ఉత్పత్తి కేంద్రాలకు ఇది అతి దగ్గరగా ఉంటుందని, కేవలం గంట వ్యవధిలో వెళ్లొచ్చని వ్యాఖ్యానించారు.

# జీఎస్టీ 2.0 ఎఫెక్ట్ భారీగా తగ్గనున్న టీవీ ధరలు



**న్యూఢిల్లీ:** కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను బదిలీ చేసేందుకు టెలివిజన్ తయారీదారులు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించారు. టీవీల మీద రూ.2,500 నుంచి రూ.85,000 వరకు తగ్గింపు ప్రకటించారు. దీంతో వినియోగదారులకు పండగ సీజన్ ఆఫర్లతో పాటు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనమూ కలిసి రానుంది. 32 అంగుళాల పైబడిన టీవీలపై జీఎస్టీ రేటు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింది. దీంతో తయారీదారులు స్క్రీన్ సైజులు, స్పెసిఫికేషన్ల ఆధారంగా ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. సోనీ, ఎల్‌జీ, పానాసోనిక్ వంటి అగ్ర టీవీ బ్రాండ్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చే కొత్త ధరల జాబితాను విడుదల చేశాయి. టీవీలతో పాటు సౌండ్ బార్లు, పార్టీ స్పీకర్ల అమ్మకాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అంచనా.

### సోనీ ఇండియా..

43 నుంచి 98 అంగుళాల వరకు ఉన్న బ్రావియా టీవీ మోడళ్లపై రూ.5వేల నుంచి రూ.71 వేల వరకు ధరలు తగ్గించనుంది.

43 అంగుళాల బ్రావియా 2 రూ.59,900 నుంచి రూ.54,900కి తగ్గనుంది.

55 అంగుళాల టీవీ 7 ధర రూ.2.80 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు తగ్గింది.

98 అంగుళాల టాప్ ఎండ్ బ్రావియా 5 రూ.9 లక్షల నుంచి రూ.8.29 లక్షలకు దిగి రానుంది.

### ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా..

43 అంగుళాల నుంచి 100 అంగుళాల వరకు ఉన్న మోడళ్లపై రూ.2,500 నుంచి రూ.85,800 వరకు ధరలు తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది.

43 అంగుళాల మోడల్ రూ.30,990 నుంచి రూ.28,490 వరకు తగ్గనుంది.

65 అంగుళాల టీవీ ధర రూ.71,890 నుంచి రూ.68,490 తగ్గనుంది.

100 అంగుళాల టీవీపై రూ.5,85,590 నుంచి రూ.4,99,790కి తగ్గించారు.

### పానాసోనిక్

43 అంగుళాల మోడళ్లపై రూ.3,000 నుంచి రూ.4,700 తగ్గిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. కొత్త ధరలను రూ.33,990, రూ.45,990, రూ.54,290గా సవరించింది. గతంలో వీటి ధరలు రూ.36,990, రూ.49,990, రూ.58,990గా ఉండేవి.

55 అంగుళాల మోడళ్ల రూ.7 వేలు తగ్గించి.. కొత్త ధరలు రూ.65,990-76,990గా నిర్ణయించింది.

65 అంగుళాల టాప్ మోడళ్ల రూ.3.20 లక్షల నుంచి రూ.2.94 లక్షలకు తగ్గించారు.

75 అంగుళాల టీవీ ధర రూ.4 లక్షల నుంచి రూ.3.68 లక్షలకు వస్తుంది.

## 22 నుంచి అమూల్ ఉత్పత్తుల ధరలు తగ్గింపు




**న్యూఢిల్లీ:** అమూల్ బ్రాండ్‌పై డెయిరీ ఉత్పత్తులను తయారు చేసే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎంఎంఎఫ్) తన 700కు పైగా ఉత్పత్తుల ధరలను ఈ నెల 22 నుంచి తగ్గించబోతున్నట్లు ప్రకటించింది. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) కోత ప్రయోజనాన్ని వినియోగదార్లకు అందించాలనే ఉద్దేశంతో ధరలు తగ్గిస్తున్నట్లు తెలిపింది. నెయ్యి, బట్టర్ ఐస్‌క్రీమ్, యూహెచ్‌టీ పాలు, ఐస్‌క్రీమ్, వెన్న, పన్నీర్, చాక్లెట్లు, బేకరీ, ఫ్రోజన్ స్నాక్స్, పొటాటో స్నాక్స్ పీనట్ స్ప్రెడ్, మాల్ట్ ఆధారిత డ్రింక్స్‌తో పాటు 700కు పైగా ఉత్పత్తుల ధరలు తగ్గాయని పేర్కొంది.

100 గ్రాముల వెన్న ధర రూ.62 నుంచి రూ.58కు

నెయ్యి ధర లీటరుకు రూ.40 తగ్గి రూ.610కు

అమూల్ ప్రాసెస్డ్ వెన్న బ్లాక్ (కిలో) ధర రూ.30 తగ్గి రూ.545కు

ఫ్రోజన్ పన్నీర్ (200 గ్రాములు) ధర రూ.99 నుంచి రూ.95కు దిగొచ్చాయి.

## బజాజ్ చేతక్ ఏవీ దేశవ్యాప్తంగా 5.10 లక్షల విక్రయాలు



**న్యూఢిల్లీ:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ కీలక మైలురాయిని దాటింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 5.10 లక్షల వాహనాలను విక్రయించింది. 2020 జనవరిలో విక్రయాలు ప్రారంభించిన చేతక్ కేవలం మూడేళ్లలోనే 5,10,000 వాహనాలను విక్రయించి ఈ మైలురాయిని చేరుకుంది. ఈ మొత్తం అమ్మకాల్లో 2.06 లక్షల యూనిట్లు గత 10 నెలల్లోనే విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. 2023 నవంబర్‌లో కంపెనీ లక్ష యూనిట్ల విక్రయాలు దాటింది.

రేర్ ఎర్త్ మాగ్నెట్ సంక్షోభం కారణంగా కంపెనీ ఉత్పత్తి కొంతకాలం నిలిచిపోయినప్పటికీ ఎలక్ట్రిక్ స్కూటర్ల అమ్మకాల జాబితాలో చేతక్ అగ్రస్థానంలో నిలిచింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో ఉత్పత్తి తిరిగి ప్రారంభమైనందున అమ్మకాలు మరింత పెరుగుతాయని కంపెనీ విశ్వసిస్తోంది. దేశవ్యాప్తంగా 3,800కిపైగా సర్వీస్ టచ్‌పాయింట్ల నెట్‌వర్క్ ఉండడం, విభిన్న వేరియంట్లో మోడళ్లను అందుబాటులోకి తేవడం చేతక్ విజయానికి ప్రధాన కారణాలు కావచ్చు. ప్రస్తుతం బజాజ్ చేతక్ 3001, 3501, 3502, 3503 వంటి నాలుగు వేరియంట్లలో లభిస్తోంది. వీటిలో 3 బ్యాటరీ ఆప్షన్లు ఉన్నాయి. చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధరలు రూ.99,900(ఎక్స్-షోరూం) నుంచి ప్రారంభమవుతున్నాయి.




# అభిషేక్, తిలక్ విధ్వంసం

### పాక్‌ను మరోసారి చిత్తు చేసిన భారత్

**దుబాయ్:** ఆసియా కప్ సూపర్ 4 దశను భారత జట్టు విజయంతో ఆరంభించింది. లీగ్ దశలో7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించిన టీమిండియా ఈసారి కూడా అదే ఫలితాన్ని రాబట్టింది. కాకపోతే ప్రత్యర్థి నుంచి తగ్గ పోటీ ఎదురైంది. అభిషేక్ శర్మ(74) మెరుపు అర్ధ శతకంతో రెచ్చిపోగా.. శుభమన్ గిల్(47) బౌండరీల మోత మోగించి గట్టి పునాది వేశారు. మిడిలార్డర్ విఫలమైనా.. తిలక్ వర్మ(30 నాటౌట్) సాధికారిక ఇన్నింగ్స్‌తో పాక్‌కు పరాభవం తప్పలేదు. ఆఫ్రిది ఓవర్లో 93 మీటర్ల సిక్సర్, ఫోర్ బాదిన తిలక్ జట్టుకు విజయాన్ని అందించాడు. మొత్తానికి అభిమానులు కోరుకున్నట్టే దాయాదుల పోరులో మజా వచ్చింది. తదుపరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఢీకొట్టనుంది. సూర్యకుమార్ సేన.

భారత్, పాకిస్థాన్ మ్యాచ్ మరోసారి ప్రేక్షకులను అలరించింది. లీగ్ దశలో ఏకపక్షంగా గెలుపొందిన టీమిండియాకు ఈసారి పాక్ గట్టి సవాల్ విసిరింది. బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో 172 పరుగుల లక్ష్యాన్ని విసిరింది. కానీ, ఫలితం మాత్రం మారలేదు. భారీ ఛేదనలో పాకిస్థాన్ బౌలర్లను ఊచకోత కోసిన అభిషేక్ శర్మ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ బాదేశాడు. 24 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. ఆయూబ్ వేసిన 6వ ఓవర్లో అభి ఒక ఫోర్.. గిల్ రెండు బౌండరీలతో 14 రన్స్ పిండుకున్నారు. దాంతో. పవర్ ప్లేలో భారత్ వికెట్ కోల్పోకుండా 69 రన్స్ చేసింది. ఆయూబ్ బౌలింగ్‌లో మెరుపు బౌండరీతో 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడీ లెఫ్ట్ హ్యాండర్.



పాక్ నిర్దేశించిన భారీ ఛేదనలో భారత ఓపెనర్లు దూకుడుగా ఆరంభించారు. షాహీన్ అఫ్రిది వేసిన తొలి బంతినే ఫైన్ లెగ్ దిశగా సిక్సర్‌గా మలిచాడు అభిషేక్ శర్మ(74 39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లు). అనంతరం శుభ్‌మన్ గిల్(47) సైతం దూకుడుగా ఆడాడు. అబ్రార్ వేసిన నాలుగో ఓవర్లో మిడ్ వికెట్ దిశగా వరుసగా 4, 6 కొట్టగా స్కోర్ 40 దాటింది. రవుఫ్‌ను ఉతికేస్తూ అభిషేక్ బాదగా 28 బంతుల్లోనే ఈ ద్వయం భాగస్వామ్యం 50 రన్స్‌కు చేరింది. చివరి బంతిని గిల్ మెరుపు వేగంతో బౌండరీకి తరలించాడు. వరుస ఓవర్లలో గిల్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (0) ఔటయ్యారు. అప్పటికీ 57 బంతుల్లో 66 రన్స్ కావాలి.

తిలక్ వర్మ, సంజూ శాంసన్(13)లు ఆచితూచి ఆడుతూ.. నాలుగో వికెట్‌కు 24 రన్స్ రాబట్టి జట్టును ఆదుకున్నారు. రవుఫ్ ఓవర్లలో శాంసన్ బౌల్డ్ అయ్యాక వచ్చిన హార్దిక్ పాండ్యా (7 నాటౌట్) తొలి బంతినే బౌండరీకి తరలించి జట్టు స్కోర్ 150 దాటించాడు. ఆ తర్వాత ఫహీం బౌలింగ్‌లో కళ్లు చెదిరే సిక్సర్ బాదిన తిలక్.. అఫ్రిది వేసిన 19వ ఓవర్లో వరుసగా 6, 4తో భారత జట్టు ఆరు వికెట్ల విజయంలో కీలకమయ్యాడు.

### ఫర్హాన్ రాణించగా..

లీగ్ దశలో పాకిస్థాన్‌ను తక్కువకే కట్టడి చేసిన భారత బౌలర్లు సూపర్ 4లో తేలిపోయారు. ప్రధాన పేసర్ బుమ్రా, పాండ్యా.. కుల్దీప్ యాదవ్ విఫలమవ్వగా.. ఫీల్డింగ్‌లోనూ నాలుగు క్యాచ్‌లు జారవిడవడంతో పాక్ బ్యాటర్లు పరుగుల పండుగ చేసుకున్నారు. ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్(58) అర్ధ శతకంతో చెలరేగగా.. సయీం ఆయూబ్(21) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే.. శివం దూబే రెండు వికెట్లు తీసి పాక్ జోరుకు కళ్లెం వేశాడు. ఆఖర్లో సల్మాన్ అఘా (17 నాటౌట్) ధనాధన్ ఆడగా పాక్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది.

# భారత్-పాక్ వివాదంలో పైక్రాఫ్ట్‌కు అశ్విన్ మద్దతు

### టీచరో.. ప్రిన్సిపాల్ కాదన్న మాజీ స్పిన్నర్..!

**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌లో భాగంగా ఇటీవల భారత్-పాక్ మధ్య జరిగిన మ్యాచ్‌లో వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. కరచాలనం వివాదంపై భారత మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌కు మద్దతు ప్రకటించారు. జింబాబ్వే అధికారి స్కూల్ టీచర్ కాదని, ఆయన తన పాత్రను బాగా నిర్వహిస్తున్నాడని అశ్విన్ పేర్కొన్నారు. గత ఆదివారం ఆసియా కప్ మ్యాచ్ తర్వాత భారత ఆటగాళ్లు విధానపరమైన నిర్ణయం ప్రకారం.. పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయనప్పుడు పైక్రాఫ్ట్ మ్యాచ్ రిఫరీగా వ్యవహరించిన విషయం తెలిసిందే. టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాతో కరచాలనం చేయకపోవడంపై వివాదం చెలరేగగా.. ఇందులోకి పీసీబీ పైక్రాఫ్ట్‌ను లాగింది. ఈ మేరకు పాక్ బోర్డు ఐసీసీకి రెండు మెయిల్స్ పంపింది. పైక్రాఫ్ట్‌ను టోర్నమెంట్ నుంచి తొలగించాలని కోరింది. ఆపై ఆయనను పాక్ మ్యాచుల నుంచి మినహాయించాలని డిమాండ్ చేయగా.. ఐసీసీ తిరస్కరించింది. ఈ క్రమంలో తన యూట్యూబ్ ఛానల్ 'ఆష్ కి బాత్' లో అశ్విన్ మాట్లాడుతూ..



ఆండీ పైక్రాఫ్ట్ నిజానికి అందరినీ ఒక అసహ్యకరమైన దృశ్యాన్ని చూడకుండా కాపాడాడని పేర్కొన్నారు. ఇది మా నిర్ణయం.. దానికి కట్టుబడి ఉంటామని భారత్ ఇప్పటికే మ్యాచ్ రిఫరీకి స్పష్టం చేసిందని మాజీ స్పిన్నర్ పేర్కొన్నాడు. ఈ డ్రామా అంతా అయిపోయిన తర్వాత.. మీరు (పాకిస్తాన్) మ్యాచ్ ఓడిపోయిందని.. మరి మీరు దేని గురించి ఫిర్యాదు చేస్తున్నారు? ఆయన స్కూల్ టీచర్ కాదు.. ప్రిన్సిపాల్ కాదు.. సూర్యతో కరచాలనం చేయమని చెప్పలేకపోయాడని.. అది ఆయన పని కాదని.. ఇందులో పైక్రాఫ్ట్ తప్పు ఏంటని ప్రశ్నించాడు. పైక్రాఫ్ట్ క్రీడా స్ఫూర్తిని ఉల్లంఘించాడనే పీసీబీ వాదనలను ఐసీసీ తోసిపుచ్చింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ వేదిక మేనేజర్ చెప్పిన దాన్ని మాత్రమే ఉటంకిస్తున్నారని ఐసీసీ స్పష్టం చేసింది. భారత ఆటగాళ్ళు తమ బోర్డు సూచనలను పాటిస్తున్నారని, పైక్రాఫ్ట్‌కు ఇచ్చిన సమాచారం అస్పష్టంగా లేదని అశ్విన్ తెలిపాడు.

# స్వదేశంలో విండీస్‌తో టెస్టు సిరీస్..

### సెప్టెంబర్ 23న భారత జట్టు ఎంపిక..!

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (2025-27)ను ఘనంగా ఆరంభించిన భారత జట్టు ఇక స్వదేశంలో సత్తా చాటనుంది. ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ సమం చేసిన టీమిండియా.. అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్ కొత్త కార్యవర్గం ఎన్నికల్లో సైకియా మరోసారి కార్యదర్శి పదవికి నామినేషన్ వేశాడు.

ప్రస్తుతం డబ్ల్యూటీసీలో పట్టికలో మూడో స్థానంలో ఉన్న భారత్.. ముందంజ వేయాలంటే వెస్టిండీస్‌ను వైట్‌వాష్ చేయాలి. అందుకే.. పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేయడంపైనే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గంభీర్ దృష్టి




ఆడనుంది. దాంతో.. స్క్వాడ్ ఎంపికపై బీసీసీఐ, సెలెక్టర్లు కసరత్తు ప్రారంభించారు. ఆన్‌లైన్ సమావేశం నిర్వహించి.. సెప్టెంబర్ 23, 24వ తేదీల్లో ఆటగాళ్ల పేర్లను ప్రకటిస్తామని సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించాడు.

'సొంతగడ్డపై భారత జట్టు త్వరలోనే వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఆటగాళ్ల సెలక్షన్ కోసం ఆటగాళ్ల సెలక్షన్ కోసం సెప్టెంబర్ 23 లేదా 24న ఆన్‌లైన్ మీటింగ్ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహిస్తాం. అనంతరం అదే రోజు స్క్వాడ్‌ను ప్రకటిస్తాం' అని సైకియా తెలిపాడు. మరో వారంలో జరుగబోయే బీసీసీఐ సారిస్తున్నారు. అయితే.. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన బృందంలోని పలువురు ఈ సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశముంది. గాయం నుంచి కోలుకుంటున్న వికెట్ కీపర్ రిషభ్ పంత్, వరుసగా రెండు టెస్టు సిరీస్‌లకు దూరమైన సీనియర్ పేసర్ షమీ స్క్వాడ్‌లో ఉంటారా? లేదా? అనేది తెలియదు. భారత్, విండీస్ మధ్య అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా అక్టోబర్ 2న తొలి టెస్టు జరుగనుంది. అక్టోబర్ 10 నుంచి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో రెండో టెస్టు షురూ కానుంది.

# కొరియా షట్లర్ల జోరు..

### సాత్విక్ జోడీకి వరుసగా రెండో రజతం

**చైనా:** భారత డబుల్స్ స్టార్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టిలకు వరుసగా రెండో ఫైనల్లోనూ చుక్కెదురైంది. ఇటీవలే హాంకాంగ్ ఓపెన్ టైటిల్ వేటలో తడబడిన ఈ ద్వయం చైనా మాస్టర్స్ లోనూ కంగుతిన్నది. దక్షిణకొరియాకు చెందిన టాప్ సీడ్ సియో సూయెంగ్ జే-కిమ్ వొన్ హొ జోడీకి బదులివ్వలేక వెండి పతకంతోనే సరిపెట్టుకుంది. ఆదివారం హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ జంట 19-21, 15-21తో ఓటమి పాలైంది.

చైనా మాస్టర్స్‌లో 32వ రౌండ్ నుంచి సాత్విక్-చిరాగ్ ద్వయం చెలరేగి ఆడింది. వరుస విజయాలతో సెమీస్ చేరిన భారత జంట అరోన్ చియా, సోహ్ వూయి యిక్ (మలేషియా)లను ఓడించి టైటిల్ వేటకు దూసుకెళ్లింది. ఆద్యంతం దూకడుగా ఆడి 41 నిమిషాల్లోనే మ్యాచ్ ముగించి దక్షిణ కొరియా షట్లర్లను నిలువరించేందుకు సిద్ధమైంది.

ఆదివారం జరిగిన ఫైనల్లోనూ దూకుడే మంత్రంగా ఆడారు సాత్విక్-చిరాగ్. కానీ, వరల్డ్ నంబర్ 1 కొరియా షట్లర్లు మాత్రం పట్టు సడలించలేదు. తొలి సెట్‌ను రెండు పాయింట్ల తేడాతో కోల్పోయిన భారత జంట.. రెండో సెట్‌లో మరీ దారుణంగా ఆరు పాయింట్లు వెనకబడింది. దాంతో.. వరుసగా రెండో ఫైనల్లోనూ ఓటమితో సిల్వర్ మెడల్‌తోనే సరిపెట్టుకుంది భారత జోడీ.



# 'ఓజీ' ఓజాస్ గంభీర వచ్చేసాడు



**టాకీస్:** 'ఓజీ' ట్రైలర్ లో పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీర అనే గ్యాంగ్ స్టర్ పాత్రలో అదరగొట్టాడు. ఇంతకముందెన్నడూ చూడని విధంగా తన స్క్రీన్ ప్రజెన్స్ తో ఆకట్టుకున్నారు. ఫ్యాన్ బాయ్ సుజిత్ అభిమానులు తమ హీరోని ఏ విధంగా చూడాలని అనుకుంటారో.. ఆ విధంగా ప్రజంట్ చేశారు. ఆయన డైలాగ్ డెలివరీ, ఓజీ యాటిట్యూడ్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించేలా ఉన్నాయి. కత్తితో రౌడీలను ఊచకోత కోసే సీన్.. గన్ పట్టుకొని "ఓజాస్ గంభీర.. ఓజాస్ గంభీర" అంటూ ఊగిపోయే యాక్షన్ సీక్వెన్స్ హైలైట్ గా నిలిచాయి. స్టైలిష్ విలన్ గా ఇమ్రాన్ హష్మి ఆకట్టుకున్నారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ హోమ్లీగా కనిపించారు. శుభలేఖ సుధాకర్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, హరీష్ ఉత్తమన్ కూడా ఈ ట్రైలర్ లో కనిపించారు. ఓజీ ట్రైలర్ లో విజువల్స్, బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హీరో ఎలివేషన్ సన్నివేశాలకు థమన్ కంపోజ్ చేసిన బీజీఎమ్ దద్దరిల్లిపోయేలా ఉంది. అయితే ఈ ట్రైలర్ ను యూట్యూబ్ లో ఎప్పుడు రిలీజ్ చేస్తారనేది మేకర్స్ ప్రకటించలేదు.

# ధనుష్ 'ఇడ్లీ కొట్టు' ట్రైలర్ విడుదల



**టాకీస్:** తమిళ అగ్ర హీరో ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటించి, ఆకాష్ భాస్కరన్‌తో కలిసి నిర్మించిన తమిళ సినిమా 'ఇడ్లీ కడై'. ఈ సినిమా.. 'ఇడ్లీ కొట్టు' పేరుతో అక్టోబర్ 1న తెలుగులో విడుదల కానుంది. శ్రీ వేదక్షర మూవీస్ పతాకంపై నిర్మాత రామారావు చింతపల్లి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. దర్శకుడిగా ధనుష్ నాలుగో సినిమా ఇది. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. 'మిషన్లతో అన్నీ చేసేయొచ్చు అంటారు కానీ రుచి అనేది మాత్రం.. మనసు పెడితేనే వస్తుంది. జీవితంలో మనం చేసే పనిని ఆదాయం కోసం మాత్రమే కాదు. ఆస్వాదిస్తూ కూడా చేయాలంటూ వచ్చే డైలాగ్‌లు ఈ ట్రైలర్‌లో ఆకట్టుకుంటున్నాయి. ధనుష్ ఈ సినిమాలో చెఫ్ పాత్రలో కనిపించబోతున్నాడు. నిత్యామీనన్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్యరాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: కిరణ్ కౌశిక్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ ప్రై.లిమిటెడ్.






# తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్ నజ్రియా నజీమ్

**టాకీస్:** నజ్రియా నజీమ్. మలయాళంలో ఈ చిన్నదానికి విపరీతమైన క్రేజ్ ఉంది. అలాగే తెలుగు ఒకే ఒక్క సినిమా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో నేచురల్ స్టార్ నాని సరసన నటించింది నజ్రియా నజీమ్. అంటే సుందరానికి అనే సినిమా చేసి ప్రేక్షకులను మెప్పించింది నజ్రియా నజీమ్. ఆ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్ అయ్యింది. తెలుగులో ఈ సినిమా తర్వాత మరో సినిమాలో నటించలేదు. కానీ మలయాళంలో వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది ఈ వయ్యారి భామ. ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా నజ్రియా నజీమ్ తన భర్త ఫహద్ ఫాజిల్ గురించి ఓ షాకింగ్ విషయాన్ని చెప్పింది. నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. 2014లో అంజలి రచన దర్శకత్వం వహించిన బెంగుళూరు డేస్ చిత్రంలో నజ్రియా నటించింది. ఇందులో ఫహద్ ఫాజిల్ నజ్రియా భర్తగా నటించాడు. ఈ సినిమా సమయంలోనే ఈ ఇద్దరూ ప్రేమలో పడ్డారు. దాని తర్వాత నిజ జీవితంలో భార్యాభర్తలుగా మారిపోయారు. పెళ్లి తర్వాత ఈ జంట తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. నజ్రియా మలయాళంలో సినిమాలు చేస్తుంటే.. ఫహద్ ఫాజిల్మొన్నామధ్య తెలుగులో పుష్ప 2తో భారీ హిట్ అందుకున్నాడు. ఇదిలా ఉంటే మొన్నామధ్య నజ్రియా భర్త ఫహద్ నుంచి విడిపోతుందంటూ వార్తలు పుట్టుకొచ్చాయి. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే నజ్రియా కొద్దిరోజులుగా సైలెంట్ గా ఉంటుంది. మొన్నామధ్య సూక్ష్మ దర్శిని అనే సినిమా చేసింది. దాంతో ఆమె అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, నజ్రియా జీవితంలో ఏం జరుగుతుంది అంటూ ఆరాలు తీస్తున్నారు.ఇదిలా ఉంటే మొన్న ఓ కార్యక్రమానికి భర్త ఫహద్ ఫాజిల్ తో కలిసి పాల్గొంది. దాంతో రూమర్స్ కు చెక్ పడింది. ఇటీవలే ఓనం కూడా సెలబ్రేట్ చేసుకుంది. ప్రస్తుతం నజ్రియా వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. ఇప్పటికే రెండు మూడు సినిమాలు చేస్తుంది. ఇటీవలే ఓ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తుంది. ఈ సినిమాలో టోవినో థామస్‌తో కలిసి నటిస్తుంది. ఈ సినిమా రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతోందని తెలుస్తుంది.

# 600 మంది డ్యాన్సర్లతో 'అఖండ' మాస్ సాంగ్

**టాకీస్:** నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'అఖండ 2' (తాండవం). బ్లాక్ బస్టర్ సినిమా 'అఖండ'



చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్ అనంతరం జార్జియాలో కూడా పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించింది. అయితే తాజాగా రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక ఎపిసోడ్‌లను చిత్రీకరిస్తుంది చిత్రయూనిట్. అయితే ఫిల్మ్ సిటీలో జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణతో బోయపాటి ఒక మాస్ సాంగ్‌ను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దాదాపు 600 మంది డ్యాన్సర్ల ఈ సాంగ్‌లో బాలయ్యతో కలిసి డ్యాన్స్ చేయబోతున్నారు. భాను నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పకులు. సంయుక్త కథానాయికగా నటిస్తుండగా.. ఆది పినిశెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు.

# 'కొత్త లోక' మూవీ.. ఓటీటీ స్ట్రీమింగ్‌పై క్లారిటీ



**టాకీస్:** రీసెంట్ టైంలో రెండు సూపర్ హీరో సినిమాలు వచ్చాయి. తెలుగులో వచ్చిన 'మిరాయ్' హిట్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతానికి రూ.120 కోట్ల వరకు కలెక్షన్ సాధించింది. మరోవైపు గత నెల చివర్లో 'లోక' అనే మలయాళ ఫిమేల్ సూపర్ హీరో మూవీ ఒకటి వచ్చింది. కల్యాణి ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం త్వరలోనే ఓటీటీలోకి రానుందనే రూమర్స్ వస్తున్నాయి. ఇప్పుడు వీటిపై నిర్మాత దుల్కర్ సల్మాన్ ఓ క్లారిటీ ఇచ్చాడు.

కల్యాణి ప్రియదర్శన్ 'లోక' సినిమాని తెలుగులో 'కొత్త లోక' పేరుతో రిలీజ్ చేశారు. ఇక్కడ పర్లేదనే టాక్ వచ్చింది గానీ వసూళ్లు అంతంత మాత్రంగానే వచ్చాయి. కానీ ఒరిజినల్ వెర్షన్ మలయాళంలో మాత్రం అద్భుతమైన కలెక్షన్ వచ్చాయి. ప్రస్తుతం రూ.250 కోట్లకు పైనే వచ్చాయని, తద్వారా మలయాళ ఇండస్ట్రీ హిట్‌గా ఈ చిత్రం నిలిచింది. అయితే ఈ మూవీని ఇప్పట్లో ఓటీటీలో రిలీజ్ చేసే అవకాశం లేదని నిర్మాత దుల్కర్ సల్మాన్ ట్వీట్ చేశాడు.

# రామ్ చరణ్ సినిమా కోసం ఐరెన్ లెగ్ భామ..

## మండిపడుతున్న మెగా ఫ్యాన్స్

టాకీస్: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన 16వ సినిమా పెద్దితో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో సాగుతోంది. హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్, విలన్‌గా కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి. ఈ సినిమా 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. మరోవైపు, పెద్ది తర్వాత చరణ్ తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తికర వార్తలు వెలువడుతున్నాయి. 'రంగస్థలం'తో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన రామ్ చరణ్ - సుకుమార్ కాంబినేషన్ మరోసారి స్క్రీన్‌పైకి రానుంది. ఇప్పటికే దీనిపై అధికారిక ప్రకటన వెలువడగా, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి.'పుష్ప 2' వంటి పాన్ ఇండియా హిట్ తర్వాత సుకుమార్ దర్శకత్వంలో రాబోయే ఈ సినిమా పైన దేశవ్యాప్తంగా హైప్ నెలకొంది. తాజాగా ఈ సినిమాకు హీరోయిన్‌గా కృతి సనన్‌ని తీసుకోవాలన్న ఆలోచనలో దర్శకుడు సుకుమార్ ఉన్నట్టు టాలీవుడ్ వర్గాల సమాచారం. గతంలో సుకుమార్ దర్శకత్వంలో మహేష్ బాబు సరసన 'వన్ నేనొక్కడినే'లో నటించిన కృతి, తర్వాత బాలీవుడ్‌కి వెళ్లిపోయింది. ఇటీవల ప్రభాస్‌తో కలిసి 'ఆదిపురుష్'లో నటించినా, ఆ సినిమా భారీ ఫ్లాప్ కావడంతో టాలీవుడ్ ఆమెకి ఐరెన్ లెగ్ బిరుదు ఇచ్చింది. అయితే ఇప్పుడు రామ్ చరణ్ సరసన కృతి సనన్ నటిస్తుందని సోషల్ మీడియాలో ఓ వార్త చక్కర్లు కొడుతుండగా, మెగా ఫ్యాన్స్ మాత్రం మిశ్రమ స్పందన వ్యక్తం చేస్తున్నారు. "ఆమె కు టాలీవుడ్‌లో విజయవంతమైన ట్రాక్ రికార్డ్ లేదు", "కథకు సరిపోయే వేరే హీరోయిన్‌ను తీసుకోవా లి" అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సుకుమార్-చరణ్ మూవీ 2026 ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.